# ఆ చూపులు

శేఖర్ అమెరికా వెళ్ళినప్పట్నించీ ఇదే తంతు. పక్కింటి కుర్రాడు చూపుల్తో తన దగ్గర ప్రేమపాఠాలు నేర్చుకుంటున్నాడు. ఆడతనాన్ని 'ఆ దృష్టిలో' ఎలా పరికించాలోనని ప్రాక్టికల్‌గా ప్రాక్టీసు చేస్తున్నాడు. మనోహగు మీసాల నూత్న యవ్వనంలో అంతరంగంలో చెలరేగే అలజడిని తన చూపుల పలుకుల్లో చేర్చి కవితల్లుతున్నాడు.


''ఆంటీ. ఆంటీ, ఏం చేస్తున్నావ్, కూర్చునే నిద్రపోతున్నావా?'' పక్కింటి కుర్రాడి పిలుపుతో శాంత ఈ లోకంలోకి వచ్చింది.

''ఏయ్ ఎంతసేపయింది వచ్చి'' పలకరించకుండా ఉండలేకపోయింది శాంత.

''ఇదిగో అమ్మ నీకీ నవల ఇచ్చి రమ్మంది'' అని ఆ కుర్రాడు నవలను తనకందించాడు.

'ఏం టేబుల్‌పై పెట్టకూడదూ? తానందుకునే దాకా

ఎందుకో తానా చూపు( ) తట్టుకోలేకుండా ఉంది. అతను కొం గా చూస్తున్నాడు. చిలిపిగా చూస్తున్నా ప. ఆబగా చూస్తున్నాడు. ఆ చూపుల చేతులు తనను కౌగిలించుకుంటున్నట్లుగా, తన శరీరంలోని అణువణువున తడుముతున్నట్లుగా, తనను మ డుతున్నట్లుగా అనిపిస్తోంది ఒక్కోసారి కళ్ళలోకి చూస్తాడు. ఒక్కోసారి చూపుల్ని చాపి తన వక్షోజాల్ని నిమురుతాడు. ఒక్కోమారు చూపుల్తో తన బాహుమూలాల్ని చుంబిస్తాడు. అతడు తన చూపుల్తో నన్నావహించినట్లు, ఆవేశించినట్లు ఉంటుంది.



'అబ్బే కాదేమో, ఇంటర్ చదివే కుర్రాడు, నిండా పద్దెన్మిదేళ్ళు కూడా ఉండవు. అప్పుడే ఈ బుద్ధులా? అతని చూపుల్ని నేనే సరీగా చూడలేకపోతున్నదేమో?'

'ఉహూ కాదు కాదు, అందులో సందేహం లేదు. పుస్తకాల్నందించేటప్పుడు, తన చేతిలోంచి కారం బోర్డు స్ట్రైకర్ని లాక్కునేటప్పుడు, కంప్యూటర్ నేర్పుతానని కీబోర్డులో బటన్స్ నొక్కి చూపేటప్పుడు, అతని వేళ్ళు తనను తాకటానికి ప్రయత్నం చేస్తూనే ఉంటాయి. అందిన ఏ అవకాశాన్నీ జారవిడవకుండా తన తనూవల్లరిపై పాకుతూనే ఉంటాయి. ఇంకా సందేహమా?'

శాంత మనసంతా అల్లకల్లోలమై అశాంతి నిలయంగా మారింది.

## శ్రీదత్తప్రసాద్ పరమాత్ముని

**A అడల్ట్స్ ఓన్లీ కథ!**

ఎందుకెదురు చూడాలి?' అని అనుకుంటూనే అందుకున్నది ఆ పుస్తకాన్ని శాంతి. నవలను అందించేటప్పుడు తన వేళ్ళపై అతని వేళ్ళతో సరిగమల్ని మీటి ఏదో అనుభూతిని పొందుతున్నట్లుగా, తన అనుభూతుల మాధుర్యాన్ని నాకందిస్తున్నట్లుగా అదోలా చూశాడు. పుస్తకాన్నందించి వలపుల పందిళ్ళలో మల్లెల్ని కోసుకొని

వెళ్ళిపోయాడు. తన చేతివేళ్ళ స్పర్శత
నింపి వెళ్ళాడు. తనలోని ఆడతనాన్ని
తనకు శేఖర్‌తో పెళ్ళయి రెండేళ్ళ
మోహంతో శేఖర్ బాహువల్లరిలో ఈ
తమకు ప్రతి రాత్రీ వసంతరాత్రే. ఆది
పొగలే. తలపుల సెగలే. రెండేళ్ళూ రెం
గుని కౌగిలింతల్లో పరిపూర్ణ పరిష్వం
దేవి తన్నావహించినట్లుగా రోజులు దొ
జీవితాల్లో ఈ అమెరికా ప్రాజెక్టు అశని
అనుకుంటే బోలెడు సంపాదన. పోనిద్ద
''వచ్చిన అవకాశం మళ్ళీ మళ్ళీ రాదు.

తనలోకి నునువెచ్చని విద్యుత్తరంగాల్ని
ప్రేరేపించి వెళ్ళాడు.
ంది. కోరుకున్న భర్త. కొండంత
ండేళ్ళూ పరవశించిపోయాయి.
ాలైతే పగలు కూడా ఇంట్లో వలపుల
క్షణాల్లా గడిచిపోయాయి. అనం
సౌఖ్యాన్ని అందుకోలేనేమోనని రతీ
పోయాయి. అలా సాగుతున్న తమ
తంలా వచ్చి పడింది. వద్దందామా
ా అంటే విరహాల విషజ్వాలలు.
ళ్ళక తప్పదు. ఒక్క సంవత్సరమే

## బుల్లితెరపై యా!

**'పలు సినిమాలకి సంబంధిం స్క్రిప్టుల్ని**
**చదువుతూ బిజీగా ఉన్నాను. స్టోరీలు చ్చక కొన్ని**
**టిని కాదంటున్నాను. కొత్తగా రెండు సినిమాలకి ఒప్పు**
**కున్నాను. త్వరలో బుల్లితెరపై కూడ ప్రత్యక్షం కాబోతు**
**న్నాను' అంటూ సెలవిస్తోంది దియా ర్జా. ఈమె మాటల్ని**
**నమ్మాలా వద్దా? అనుకుంటున్నారా ర్ణయాన్ని మీకే**
**వదిలేస్తున్నాం.**

కదా, ఎలాగోలా గడిపేద్దాం. తిరిగి వచ్చ
చెప్పాడు శేఖర్. సరేననక తప్పలేదు శా
శేఖర్ అమెరికాకు వెళ్తూ ఇంట్లో త
ఒక ముసలావిణ్ణి ఉంచి వెళ్ళాడు. ఇల్లు
ఇంటిపనులన్నీ ఆమే చేస్తుంది, తనకు
ఇంక తన పనల్లా శేఖర్‌తో గడిపిన ఆ వే
దిగా నెమరువేసుకోటమే. జ్ఞాపకాలుగా
రాన్ని తలచుకొని మౌనంగా రోదించట
మైందా. ఇంత కర్కశమైందా' అన్నట్లు
శేఖర్ అమెరికా వెళ్ళి ఆర్నెల్లయింద
అడుగులో అడుగు వేసుకుంటూ తప్ప
తున్నాయి. శరీరం తెగ గోల చేస్తోంది,
లని. మనసును ఊరడించటం, తనువు
మిగిలిన పని.
ఇలా తన అవస్థలో తానుంటే ఈ
చూపుల్తో మరీ రెచ్చగొడ్తున్నాడు. తాళ
చూపుల్తో తాళం వేస్తున్నాడు. నిబ్బరిం
లయ తప్పకుండా తనను తాను కాపాడ
ఇంకా పాతికేళ్ళు కూడా దాటని వయస
ఇంట్లో చేరినప్పట్నుంచీ చనువుగా ఇం
బుద్ధిమంతుడు, చదువూ, కాలేజీ, అ
గడు. ఎంతో మంచివాడని తనూ శేఖర్
కానీ ఇదెక్కడి గోలో? శేఖర్ అమెరికా
చూపుల్లో మార్పు వచ్చింది. రోజులు
వాడిగా తయారవుతున్నాయి.
పక్కింటి కుర్రాడు తన విరహతాప

తర్వాత ఏ చింతా ఉండదు'' నచ్చ
కి.
ు తోడుగా తన దూరపుబంధువైన
ర్దుకోవటం, వంట చేయటం,
యాల్సిన పనేమీ మిగల్చకుండా.
రాత్రుల్నీ, వాడి పగళ్ళనూ నింపా
ిగిలిన ఆ మన్మథ సామ్రాజ్య విహా
. 'విరహమంటే ఇంత నిర్దాక్షిణ్య
రోజులు సాగిపోతున్నాయి.
రాత్రింబవళ్ళు బహు బద్ధకంగా
ష్టట్లు భారంగా ముందుకు సాగు
అనుభూతి మళ్ళీ మళ్ళీ కావా
మందలించటం ఇదే తనకు

ంటి కుర్రాడు తన
విరహాన్ని తరిమేయమని
కోటం కష్టంగానే ఉంది.
వటం ప్రళయంగానే ఉంది.
పక్కింటి కుర్రాడు తామీ
కి వస్తూనే ఉన్నాడు. ఎంతో
, నాన్నా తప్ప మరో గోల ఎర
అతణ్ణి ఎంతో ఆదరించేవారు.
నప్పట్నుంచీ ఇతగాడి
స్తున్నకొద్దీ అతని చూపులు
, ఆ తాపానికి తట్టుకోలేక విల

విల్లాడే తన తనువును తనకి అనుకూలంగా మార్చుకోకముందే ఏదో ఒకటి చేయాలి. మనసునేమో అరికట్టలేకుండా ఉంది. శేఖరేమో వేల మైళ్ళ దూరంలో ఉన్నాడు. రోజూ ఫోను చేస్తూనే ఉన్నా మాటల్లో మురిపెం తీరటం లేదు. పైగా మాట్లాడి, ముద్దాడి, కవ్వించి శేఖర్ ఫోన్ పెట్టేయగానే వొంట్లోని తిక్క చిందులేస్తుంది. ఆ చిందుల్నీ, ఆ దూకుళ్ళనూ, ఆ తుళ్ళ బాట్లనూ అణచటానికి తాను పడే యాతన... ఓహ్ వర్ణనాతీతం. చన్నీటి స్నానాలు, దైవ ప్రార్థనలు, చిన్నప్పట్నుంచీ అమ్మ నూరిపోసిన మహిళారత్నాల గాథల్లోని పాతివ్రత్యపు మననం. ఓహ్, గాలినైనా పిడికిట్లో బంధింపవచ్చు కానీ, ఈ మనసునరికట్టటం ఎంత దుర్లభమో! ఆ క్షణాల్లో ఎంత వద్దన్నా పక్కింటి కుర్రాడి చూపులే గుర్తుకు వస్తాయి. వద్దన్నా వెంటాడుతూనే వుంటాయి. దాహం తీర్చుకోమని తనను వివశురాల్ని చేస్తూనే వుంటాయి. తన అదృష్టం బాగుండి అర్ధ రాత్రీ అపరాత్రీ వచ్చే వీలతనికి లేదుగా బట్టి సరిపోయింది కానీ, లేకుంటే ఈపాటికి తన నిగ్రహాన్ని, ఆ చూపులు జయించే ఉండేవేమో!



ఇవే ఆలోచనలు. ఇదే అంతర్మథనం. తనలో నీతికేం లోటు లేదు. శేఖరంటే ప్రేమకేం చేటు లేదు. తనకు శేఖర్‌పై గల ప్రేమకిది పరీక్షా సమయమేమో? 'ఆ సుఖం' కరెన్సీ నోటు వంటిది కాదు, ఎవర్నించి తీసుకున్నా చెల్లుబాటు కావటానికి. 'ఆ అనుభూతి'లో ప్రేమ ముద్ర ఉంటేనే అది దివ్యానుభూతి. ప్రేమ లేని కామానికీ పైశాచికానందానికీ తేడా ఏమీ లేదు. ప్రేమతో కూడిన కామం చెలియలకట్టదాటని గంగానదీ తరంగడోల. ప్రేమలేని కామోద్రేకం లోకాల్ని

ముంచెత్తే ప్రళయకాల సాగర తరం జ్వాల. అన్నీ తెలిసినా మనసుపెట్టే వత్తి డికి, ఆ అనుభూతికి అలవాటు ప శరీరం పెట్టే ఇబ్బందికీ తట్టుకోలేకుండా ఉంది శాంత.

'ఔనూ, రెండు మూడు రోజ ప్నుంచీ ఆ పక్కింటి కుర్రాడు రావట్లేదే!' తనపై చూపుల వల విసిరి 'నువ్వే రయించుకో' అని తనకు సమయం ఇచ్చా డేమో! ఒక్కోసారి అనిపిస్తుంది. రతనికి చనువునెక్కువగా ఇచ్చిందా! లేక అతనే తనవద్ద చనువునెక్కువ తీస న్నాడా?

'ఆంటీ' అంటూ మధురంగా లుస్తాడు. పక్కన చేరి ఏవేవో కబుర్లు చెప్తూ అమృతధారల్ని కురిపిస్తా . తన కాలేజీ సంగతులు, తనకొచ్చిన మార్కులు, తనకు లెక్చరర్ల ద్వార రక్కే ప్రశంసలూ, ఇలా మాటల్లో ముంచెత్తుతాడు. తన క్లాసులోని అ మ్మాయిల గురించి, వారి అందాల గురించి, వారితో తనకున్న పరిచ ాల గురించి అడిగితే నిర్లిప్తంగా నవ్వు తాడు. అవి తనకేమీ పట్టనట్లు మ ాట్లాడతాడు. అంత బుద్ధిమంతుడా ఇత గాడు! మరి ఈ చూపుల మాటేవి ి? ఇంతలో ఎవరో కాలింగ్ బెల్ నొక్కితే తలుపు తీసింది శాంత. ఎదురుగు ా ఆ పక్కింటి కుర్రాడి తల్లి.

''రేపు మా ఇంట్లో లలితామ్మ రి పూజ. ఉదయం ఆరింటికే మొదల వుతుంది. తొమ్మిదిన్నరకల్లా ముగ ుంది. తర్వాత భోజనాలు. తప్పక రావాలి మీ బామ్మగారితో కలిసి'', గలా చెప్పేసింది ఆ కుర్రాడి తల్లి,

''ఏం ఇంత సడెన్‌గా పూజ పె ుకున్నారు? ఏమన్నా విశేషమా'' ఏదో ఒకటి అడగాలని అడిగింది శాంత.


''ఔను విశేషమే, రేపు మా అ ాయికి యమ్‌సెట్ పరీక్ష. ఇది పిల్లల జీవితాల్లో పెద్ద పరీక్ష కదా! వాడికీ రీక్షలో మంచి రాంకు రావాలనీ, అందుకు 'వాంఛితార్థప్రదాయిని' మ్మ ఆశీస్సులందాలనీ, మిత్రుల, బంధు వుల శుభాకాంక్షలు వాడికి దక్కాల పూజ పెట్టుకున్నాం. తప్పక వస్తారు కదూ!'' అని మరీ మరీ రమ్మని చ ి వెళ్ళింది ఆ చూపుల కుర్రాడి తల్లి.

'ఓహో, ఇదా కారణం. రెండు మూడ్రోజుల నుంచి ఆ కుర్రాడు కనిపించ కపోవటానికి, చూపుల పారిజాతా విరజిమ్మకపోవటానికి' అని అను కొంటూ శాంత నవ్వుకొంది.

మర్నాడు తెల్లారుతూనే తయ ి పక్కింటికి వెళ్ళింది శాంత. అప్పటికే పూజ ప్రారంభమైంది. అటు అమ ఇటు నాన్నా మధ్యలో కూర్చున్నాడా కుర్రాడు. తాను లోపలికి రాగానే ' రామ్మా'' అని ఆహ్వానించి తన పక్కనే కూర్చోబెట్టుకుంది ఆ కుర్రాడి త అతగాడూ పలకరించాడు, పలుకులతో కాదు ఆ చూపుల ములుకులతో, ూజ పూర్తయింది. మంగళహారతికి, మంత్రపుష్పానికి అంతా లేచి నిలు న్నారు. పూజారి మంత్రపుష్పం చెప్పి హారతిచ్చాడు. పూజ పూర్తయింది. ఆ కుర్రాడు తాంబూలంలో డబ్బు పెట్టి పూజారికిచ్చి పాదాభివందనం చేసా ు. 'సత్ఫల ప్రాప్తిరస్తు' ఆశీర్వదించాడు పూజారి. ఆ కుర్రాణ్ణి ఆశీర్వదించి పూజారి ఆ కుర్రాడి అమ్మానాన్న చేతుల్లో అక్షింతలు పెట్టాడు. ఆ కుర్రాడు తల్లిదండ్రుల పాదాలకూ నమస్కరించి వారి ఆశీస్సులు పొందాడు. ''ఇంక అందరికీ ప్రసా పెట్టండి. పూజా పుష్పాలను, కుం మను ముత్తయిదువులకివ్వండి'' అ అంటున్నాడు పూజారి.

ఇంతలో ఆ కుర్రాడి తల్లి అన్న ''ఒరేయ్ ఆంటీ ఆశీస్సులు కూడ తీసుకో'' అని.

తన ఆశీస్సులా? తనకాశీర్వదిం వయసుందా? అర్హతుందా? ఆమె ఏదో అన్నది కానీ నేనా కుర్రాడికి శుభాకాంక్షలనే అందిస్తాననుకొని గుడ్‌లక్ చెప్పి అతని హాండ్ షేక్ చేద్దామని చేయి చాపింది శాంత. చాపిన చేతిలో ఆ కుర్రాడు ఇన్ని అక్షింతలు పెట్టి 'ఆశీర్వదించు ఆంటీ' అని పాదాభివందనం చేసాడు.




బిత్తరపోయింది శాంత. ఆ తత్తరపాటులోనే అతని తలపై అక్షింతల్ని చల్లింది. ఆ కుర్రాడు లేచి నుంచొని ''థాంక్స్ ఆంటీ'' అంటూ తన కళ్ళలోకి చూశాడు. కళ్ళవే చూపులవే, కానీ 'ఆ చూపుల్లో' ఇప్పటిదాకా తానను కున్న మన్మథబాణాల్లేవు. నిర్మలమైన రూపాలున్నాయి. నిశ్చలమైన పునీత భావాలున్నాయి. ఆత్మీయతా సందేశాలున్నాయి. స్నేహ సంకేతాలున్నాయి. గౌరవ చిహ్నాలున్నాయి. ఇప్పుడా చూపుల్లో వలపుల వల లేదు. ఆ చూపుల చేతులు తనను కౌగిలించటం లేదు. ఆ చూపుల పెదాలు తనను ముద్దాడటం లేదు. ఆ చూపుల చేతులు తనకు నమస్కరిస్తున్నాయి. ఆ చూపుల పెదాలు తనను 'ఆంటీ' అని ఆర్ద్రతతో పిలుస్తున్నాయి. శాంత కళ్ళు చెమ్మగిల్లాయి. మనసు ఆర్ద్రమై ముడుచుకుపోయింది. నిన్నటి దాకా అతని చూపుల్లో తాను భావించిన 'ప్రేమ' వేరు, ఈ క్షణంలో తన ఎద నిండిన ప్రేమ వేరు.

ఇంటికి వెళ్ళిందనే కానీ శాంత మనసు మనసులో లేదు. ఆత్మన్యూనతా భావం ఆమెనావరించింది. ఆ కుర్రాడి గూర్చి తానెందుకిలా వక్రంగా ఆలోచించింది? ఆ కుర్రాడి చూపుల్ని తానెందుకిలా అపార్థం చేసుకుంది? ఆ చూపుల్లో 'తేడా' ఏమీ లేదని తేలిపోయింది. మరి తేడా ఎక్కడుంది? తన మనసులోనేనా? తన భావనలో నేనా? మరి అమ్మ అందించిన సంస్కారమే మైంది? శేఖర్‌పై తన ప్రేమ ఏమైంది? ఆలోచించి ఆలోచించి శాంత తేల్చుకుంది. నేరం మగస్పర్శకు పురివిప్పి నాట్యమాడే తన యవ్వన చాంచల్యానిది. ఆ అనుభూతికి అర్రులు చాచే తన యవ్వనోద్రేకానిది. నీతిని నిజాయితీని పాతిపెట్టే ఆ వాంఛది. అంటే ఆ చూపులు మగచూపులైతే చాలు, తానా చూపుల్లో ఆ భావనను వెతుక్కుంటోంది. తన మీద తనకే అసహ్యమేసింది.

శాంత చివాలున లేచి షవర్ కింద చన్నీటి స్నానం చేసింది. దేవునిపటం ముందు మౌనంగా చేసిన తప్పును క్షమించమని కోరే దోషిలా నుంచుంది. ఇంతలో నాన్న తరచుగా అనే 'మన ఏవ మనుష్యాణాం కారణం బంధ మోక్షయోః' అన్న వేదాంత వాక్యం స్ఫురించింది. ఔను. మనిషికి ఈ మనసే శత్రువు. ఈ మనసే మిత్రుడు. ఈ మనసుకు చాంచల్య మాలిన్యం అనే రెండు దోషాలున్నాయి. లోకంలో నేరం చేసే నేరస్థుడున్నాడు, శిక్షించే న్యాయస్థానమూ ఉంది. కానీ మనిషి ఆంతరంగిక లోకంలో నేరస్థుడూ, శిక్షించే న్యాయస్థానమూ మనసే! తప్పు చేసే మనసును పట్టాల్సిందీ మనసే, శిక్షించాల్సిందీ మనసే! తప్పుదోవను తొక్కే మనసును లాలించి బుజ్జగించి ప్రయోజనం లేదు. కఠినంగా శిక్షించాల్సిందే! కామపిశాచి కోరల్లో చిక్కిన ఈ మనసుకు ముక్తి కలిగించాలంటే నిర్దయగా ఆ మనసును దండించాల్సిందే!

ఇంతలో ఫోను గణగణా మోగింది. ఔను ఆ సౌండ్ ఇంటర్నేషనల్ కాల్ సౌండే. ఆ ఫోను అమెరికా నుంచే, శేఖర్ నుంచే! రిసీవర్ ఎత్తబోతూ శేఖర్‌ను ఇండియా వచ్చేయమని అర్థించాలనీ, ఒప్పుకోకపోతే భార్యగా శేఖర్ని ఆజ్ఞాపించాలనీ నిశ్చయించుకుంది శాంత. దృఢ నిశ్చయంతో రిసీవర్ని ఎత్తి ''హలో'' అన్నది శాంత.